

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

### హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్

కరీంనగర్, జూన్ 10(వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు చౌరస్తాలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కొరివి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత విద్యావంతులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ రథసారథిగా మానకొండూరు ఎమ్మెల్యేగా ప్రజా సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్నారని వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా మానకొండూరు నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఒక ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేస్తున్నారని, నియోజకవర్గం లో వారు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అక్కడి ప్రజలు నీరాజనం పడుతున్నారని గుర్తు చేశారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారికి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో, మైనార్టీ సెల్ అధ్యక్షులు తాజుద్దీన్ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్,గుండాటి శ్రీనివాస్ రెడ్డి, దన్ను సింగ్, జైపాల్, దండి రవీందర్, కుర్రపోచయ్య, కిమ్ ఫహాద్, యనమల మంజుల,ములకల కవిత యోనా తిరుమల తిట్ల ఈశ్వరి పాల్గొన్నారు.



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

రామడుగు, జూన్ 10(వాయిస్ టుడే): ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీలు, బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని, నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు. డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు, పలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని, స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

## భార్య వివాహేతర సంబంధం భర్త ఆత్మహత్య

### భార్య కావేరి మన్నే రక్షణ్‌లపై కేసు నమోదు




వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 10 : భార్య వివాహేతర సంబంధం పెట్టుకోగా భర్త నిలదీయాగా ప్రియుడే కావాలి నువ్వు చనిపో అని భార్య అనడంతో జీవితం పై విరక్తి చెంది బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం బోయిన పల్లి మండలం తడగొండలో చోటుచేసుకుంది. ఎస్సై రాజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం తడగొండ గ్రామానికి చెందిన కుంటల హరీష్ కావేరి అను ఆమెతో 2014లో వివాహం జరగగా వీరికి 10 సంవత్సరాల కూతురు వినయ శ్రీ ఆరు సంవత్సరాల కుమారుడు హార్దిక్ లు ఉన్నారు. ఉపాధి నిమిత్తం మృతుడు గత కొన్ని రోజుల క్రితం దుబాయ్ వెళ్ళగా అతని భార్య కావేరి ఇదే గ్రామానికి చెందిన మన్నే రక్షణ్ అను అతనితో అక్రమ సంబంధం పెట్టుకుంది. ఇట్టి విషయమై మృతుడు భార్య కావేరిని అడగగా నేను రక్షణ్ తోనే ఉంటాను నువ్వు సచ్చిపో అని మృతున్ని చనిపోయే విధంగా ప్రేరేపించగా భర్త హరీష్ మంగళవారం ఉదయం గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకోగా ఎస్ఐ రాజకుమార్ సంఘటన స్థలానికి చేరుకొని బావిలో నుండి మృతదేహాన్ని బయటకు తీపించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు .మృతుని తల్లి కుంటల ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుల భార్య కావేరి మన్నె రక్షణ్ ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు



# చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

## ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు

కరీంనగర్, జూన్ 10(వాయిస్ టుడే): చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్ తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లా కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని కొనసాగించాలని అన్నారు.




అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్ళు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కూడా శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందని అన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు. అనంతరం కోర్సును విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి,కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద,కేఎస్. అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 10 : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఎలాంటి అనుమతులు లేకుండా విలాసాగర్ నర్సింగాపూర్ గ్రామ శివారులలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ల పై మరియు ఓనర్లపై కేసు నమోదు చేసి ట్రాక్టర్ డ్రైవర్లను రిమాండ్ కు తరలించగా ఓనర్లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## వేములవాడ పట్టణంలో మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

### డిమాండ్ చేసిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ నియోజకవర్గ పరిధిలో మహిళల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నాయకులు బాలుసాని వంశీ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అందిస్తున్నాయని ప్రకటిస్తున్నప్పటికీ, ప్రభుత్వరంగంలో రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో, విద్యార్థులపై పన్నుల మోత మోపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయాల్లో విద్యార్థులపై ఒత్తిడి తేవడం,ఫీజుల పేరుతో మానసికంగా వేధించడమన్నవి విపరీతంగా పెరిగాయని అన్నారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే వేములవాడ పట్టణంలో మహిళల కోసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇది మహిళా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తుందనీ, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని వంశీ కృష్ణ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మృతుడి ధ్రువీకరణ పత్రం అందజేత

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-10 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన కీ.శే. పెగడ లక్ష్మి నారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యులు లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్, సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేయడంతో మంగళవారం ప్రతిమ కళాశాల ప్రొఫెసర్, హెడ్ వైస్ ప్రిన్సిపాల్, సి కిషన్ రెడ్డి, అనాటమీ ఇన్చార్జి డాక్టర్ ఎన్ ప్రణయ్ కుమార్ ల చేతుల మీదుగా కుటుంబ సభ్యులు అయిన పెగడ చందు కు మృతుడి మరణ, ధ్రువీకరణ దేహదాన అంగీకార పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ, మరణించిన అనంతరం మృతదేహాన్ని దహనం, ఖననం చేయడం ద్వారా మట్టిలో వృధాగా కలవకుండా సమాజ హితంతో పాటు వైద్య విద్యార్థుల పరిశోధనల నిమిత్తం స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను అభినందిస్తూ, దేహ దానాన్ని అందించడం గొప్ప ఆశయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, తమ్మనవేని సతీష్ కుమార్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## టి పి సి సి ప్రధాన కార్యదర్శిగా ఈడ్పుగంటి సుబ్బారావు



హుజూర్ నగర్ జూన్ 10 ( వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా హుజూర్ నగర్ నియోజకవర్గము బూరుగడ్డ గ్రామానికి చెందిన ఈడ్పుగంటి సుబ్బారావు నియమితులయ్యారు. ఉత్తమ్ అనుచరుడిగా నియోజకవర్గంలో చిరపరిచితుడైన ఈయన తన తండ్రి మాజీ సర్పంచ్ ఈడ్పుగంటి లక్ష్మీనారాయణ వారసుడిగా రాజకీయ ఆరంగేట్రం చేశారు. బూరుగడ్డ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడిగా రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై నల్లగొండ జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ గా పనిచేశారు. ఈయన హయాంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని సంఘాల్లో తనదైన ముద్ర వేశారు.

నిబద్ధతకు పట్టం.. హుజూర్ నగర్ నియోజక వర్గం ఏర్పడినప్పటి నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలను పాటిస్తూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఈయన కృషి చేశారు. గత ఎన్నికల్లో హుజూర్ నగర్ నియోజక వర్గ ఎలెక్షన్ ఇంచార్జి గా పనిచేశారు .

తనను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని తన విషయంలో రుజువయ్యింది అని ఆయన అన్నారు. ఈ పదవికి తగు న్యాయం చేస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఈ నియామకం పట్ల యరగాని నాగన్న గౌడ్ , అరుణకుమార్ దేశముఖ్ ,నిజాముద్దీన్ , దొంగరి వెంకటేశ్వర్లు , గూడెపు శ్రీనివాస్ , దొంగరి సత్యనారాయణ, చక్కర వీరారెడ్డి తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## గురువారం దిశా సర్వసభ్య సమావేశం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 10 : గురువారం 12వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఐ డి ఓ సి కార్యాలయం లో దిశా కమిటీ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి కో చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ , జిల్లాకు చెందిన శాసనమండలి, శాసనసభ్యులు, దిశా కమిటీ సభ్యులు అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొననున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు తమ శాఖలలో చేపడుతున్న పనుల పై నివేదికలతో సమావేశానికి హాజరు కావాలని అధికారులను ఆదేశించారు.



## లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా మసోత్సవ ర్యాలీ

హుజూర్ నగర్ జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి)బీ హుజూర్ నగర్ మండలం లింగగిరి గ్రామంలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు మలేరియా మాసోత్సవముల సందర్భంగా మంగళవారం లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో లింగగిరి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు చే మలేరియా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి ఆడ ఎనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధి గల వారిని కుట్టి ఆరోగ్యవంతుడైనటువంటి మానవులను కొట్టడం ద్వారా వ్యాపిస్తుందని, ఈ వ్యాధి సోకిన వారిలో తీవ్రమైన చలి జ్వరం తలనొప్పి కడుపులో తిప్పడం, వాంతులు లక్షణాలు కలిగి ఒక్కోసారి జ్వరం మెదడుకు చేరి ప్రాణాపాయం సంభవించుచున్నారు. . వైద్య సిబ్బంది ప్రజలకు డ్రై డే గురించి అవగాహన కల్పించాలని కోరారు. ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు,టైర్లు, తొట్లలో ఓవర్ హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలని, ప్రతి ఒక్కరు ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడేగ పాటించి దోమల వ్యాప్తిని అరికట్టవచ్చని అన్నారు. ప్రజలు దోమతెరలు వాడటం శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం, ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మ, పి హెచ్ ఎన్ నూర్జహాన్ బేగం సూపర్వైజర్ పద్మ, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ , ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 21 వ వార్డు అధ్యక్షుడు నియామకం

హుజూర్ నగర్ జూన్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి) జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 21వ వార్డు అధ్యక్షుడిగా కర్నే కృష్ణ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు మంగళవారం పట్టణంలోని బీసీ భవన్ లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలంతా ఐక్యతతో ముందు కొనసాగాలని, దాన్లో భాగంగానే నాయకత్వాన్ని పెంచే విధంగా నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు, నిర్మాణంలో భాగంగా బీసీ యువత, బిసి మహిళ నాయకత్వాన్ని హుజూర్నగర్ నియోజకవర్గం లో ఒక బలమైన శక్తిగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. సామాజికంగా రాజకీయంగా బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడేందుకు బిసి నాయకత్వం సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మర్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియం అశోక్, వార్డు అధ్యక్షులు కొత్తూరు బ్రహ్మాచారి, బండి నాగేశ్వరరావు, శెట్టి శ్రీనివాస్, రావినూతల ఇందిరమ్మ,, పొట్టికూటి శ్రీనివాస్ గౌడ్, ఎస్.కె అనీఫ్, గంజి శివ, ఉపతల లక్ష్మణ్, కీతా సుధాకర్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

